ముఖాముఖి

# అనువాదకుడు సృజనకారుడిగా, విమర్శకుడిగా ఒకేసారి బాధ్యతలు నిర్వర్తించాలి.

- ప్రొ॥ కె. దామోదర్ రావు

కాకతీయ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగములో అధ్యాపకునిగా ఎంతో మంది విద్యార్థుల అభిమానాన్ని, మన్ననలను పొంది, ఆంగ్ల సాహిత్య విమర్శకుడిగా, సంపాదకుడిగా పేరు పొంది, సాహిత్యానువాదాన్ని కొన్ని దశాబ్దాలుగా చేస్తూ తెలుగు రచయితలకు ప్రతిష్ఠాత్మక జాతీయ పత్రికలలో స్థానం కోసం కృషి చేసిన, తెలంగాణ గర్వించదగిన కాకతీయ విశ్వ విద్యాలయ విశ్రాంత ఆచార్యులు కె. దామోదర్ రావు గారితో తంగేడు ముఖాముఖి.

**మీ కుటుంబ నేపథ్యం మరియు కాలేజ్ చదువు గురించి తెలపండి.**

మాది నల్గొండ జిల్లా, ఇప్పటి సూర్యాపేట జిల్లా లోని మునగాల. కానీ పుట్టింది, పెరిగింది ఖమ్మం లోని మా మేనమామ ఇంట్లో. అక్కడే డిగ్రీ వరకు చదువుకున్నాను. ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ బిపిసి లో సీట్ వచ్చినా, SSRJ కళాశాలలో Arts subjects తీసుకున్నాను. ఇతర కళాశాలలతో పోలిస్తే ఈ కాలేజ్ లో అకాడెమిక్స్కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే వాళ్ళు. తరువాత డిగ్రీలో, సిద్దారెడ్డి కాలేజీలో హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఇంగ్లీష్ లిటరేచర్ తీసుకున్నాను. 1976లో నేను డిగ్రీ రెండవ సంవత్సరంలో ఉన్నపుడు మా అమ్మ చనిపోయింది. తీరని లోటు.

SSRJ కళాశాలలో నైపుణ్యము



కలిగిన అధ్యాపకులు ఉండేవారు. రామనాథ శాస్త్రి, కామరాజు పంతులు (English), బిలాల్ అహ్మద్ (Political Science) వసంత మేడం (History) కొన్ని తరాలను ప్రభావితం చేశారు. ఆ రోజుల్లో ప్రిన్సిపల్ రామ్మోహన్ రావు గారు Far East History సబ్జెక్టును ఆంగ్లంలో అనర్గళంగా, సమర్థవంతంగా బోధించేవారు. సామాజిక శాస్త్రాల అధ్యాపకులు అయినప్పటికీ ఆంగ్లంలో బోధించే విధానం చాలా ప్రభావవంతంగా ఉండేది.

నేను పీజీ 1977-79లో కాకతీయ విశ్వవిద్యాలయంలో పూర్తి చేశాను. ఆ కాలంలో అంటే 1980 వరకు యూనివర్సిటీ విద్యార్థులపై అభ్యుదయ ఉద్యమాల ప్రభావం ఎక్కువగా ఉండేది. చదువు, అనుబంధ కార్యక్రమాల తో పాటు ఉద్యమాలలో పాల్గొన్న అనుభవం చాలా మందికి ఉన్నది. నా వరకు academicsలో, జూనియర్ కాలేజీలో అధ్యాపకుడిగా, ఆ సంఘానికి సంబంధించిన కార్యక్రమాలలో, ఆ తర్వాత యూనివర్సిటీ బోధనలో ఆ ప్రభావం ఎంతో ఉన్నది.

**మీ సాహిత్యాభిరుచికి ప్రేరణ మరియు ప్రోత్సాహం ఇచ్చిన వారి గురించి చెప్పండి?**

మొదట్నుంచీ, నా అభిప్రాయాలకు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ఉంది. ఇంటర్లో HEC అన్నప్పుడు, ప్రభుత్వ కళాశాలలో కాకుండా SSRJ College అన్నప్పుడు, మరియు డిగ్రీలో ఇంగ్లీష్ లిటరేచర్ ఒక elective అన్నప్పుడు ఆశ్చర్య పోయారు కానీ అడ్డు చెప్పలేదు. చిన్నతనం నుండీ లైబ్రరీకి వెళ్ళి పుస్తకాలు చదివే అలవాటు ఉండేది. వార, మాస పత్రికలు, అన్ని ప్రక్రియల్లోని నవలలు చదువుతూ ఉండే వాడిని. తర్వాత కాలంలో ఇది చాలా ఉపయోగ పడింది. MA English కాకతీయ విశ్వవిద్యాలయంలో చేస్తా అన్నప్పుడు parents, sisters ప్రోత్సహించారు. PGలో మంచి మిత్రుల సహవాసం లభించింది.

ముఖాముఖి

ఇప్పటికీ సంవత్సరానికి ఒకటి, రెండు సార్లు కలుసుకుంటాం.

**అధ్యాపక వృత్తిలో మీ ప్రస్థానం...?**

ప్రభుత్వ కళాశాల ఆంగ్ల అధ్యాపకుడిగా భద్రాచలంలో ఉన్నప్పుడు మంచి కొలీగ్స్ తో సాన్నిహిత్యం ఏర్పడింది. శ్రీ సదాశివ గారు అక్కడే పరిచయమైనారు. వారితో సాంగత్యం యూనివర్సిటీ లో లెక్చరర్‌గా జాయిన్ అయిన తర్వాత కూడా కొనసాగింది. హనుమకొండ బ్రాడ్వే లాడ్జ్‌లో గంటల తరబడి ముచ్చట్లు విని, వాటిని పేపర్ మీద రికార్డ్ చేయమని అభ్యర్థించిన దాని ఫలితమే, ఆంధ్రప్రభలో వచ్చిన 'మలయ మారుతాలు,' వార్తలో వచ్చిన 'యాది'. వీటి ద్వారానే తెలుగు ప్రాంతాల్లో ఆయన పేరు, పాండిత్యం ఎక్కువ మందికి తెలిసింది.

వరంగల్‌లో రంగశాయిపేట కు ట్రాన్స్ఫర్ అయిన తర్వాత అసోసియేషన్ కార్యక్రమాలలో ముఖ్య పాత్ర వహించి నపుడు, జిల్లా బాధ్యులు గా ఉన్నప్పుడు, చాలా మంది మిత్రుల సహకారం మరువలేనిది. అప్పుడు కూడా reading habit continue అయింది. నిజానికి, నా ఎంఫిల్ కూడా అదే టైం లో (1989) పూర్తి అయింది. 1991లో KUలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అవకాశం వచ్చింది.



డిపార్ట్మెంట్‌లో సీనియర్ కొలీగ్స్ నుండి ఎంతో ప్రోత్సాహం లభించింది. టీచింగ్, రీసెర్చ్ లో సీనియర్ ప్రొఫెసర్స్ శివ కుమార్, వినోద మేడం, ఇంద్రసేనారెడ్డి, లక్ష్మణ మూర్తి, జగన్మోహనాచారి, మల్లికార్జున రావు, ఎల్లయ్య గార్లు ఎంతో సహకారాన్ని అందించారు. 'కాకతీయ జర్నల్ ఆఫ్ ఇంగ్లీష్ స్టడీస్' 9 వాల్యూమ్స్‌కి అసోసియేట్ ఎడిటర్ గా ఉండటానికి వాళ్లు ఇచ్చిన సహకారమే కారణం. ఆ తర్వాత నేను ఆంగ్ల విభాగానికి హెడ్‌గా 2 వాల్యూమ్స్‌కి ఎడిటర్‌గా ఉన్నాను.

సీనియర్ కలీగ్, స్నేహితులు అయిన రాజగోపాలా చారి గారితో కలిసి పని చేసిన 3 క్రిటికల్ వాల్యూమ్స్‌ను (Postcolonial Indian English Fiction, Multiculturalism in Indian tradition and Literature, Bhakti Movement and Literature), రావత్ పబ్లిషర్స్ ప్రచురించారు. ప్రొఫెసర్ ఎల్లయ్య గారితో కలిసి చేసిన Multiculturalism in Indian English Fiction కూడా రావత్ సంస్థ ప్రచురించింది. Interdisciplinary Publicationsలో రావత్‌కు అంతర్జాతీయ ఖ్యాతి ఉన్నది.

నా రిటైర్మెంట్ అప్పుడు 2017 జనవరి లో డిపార్ట్మెంట్ అలుమ్ని, నా స్కాలర్స్ కలిసి చేసిన వీడ్కోలు సభ మరువలేనిది. ఆది రమేష్ సంపాదకత్వంలో నా గౌరవార్థం ప్రచురించిన Subaltern Spaces in New Literatures ఒక విలువైన బహుమతి. అది నా స్టూడెంట్స్, స్కాలర్స్ అభిమానానికి గుర్తు.

నా అభిప్రాయాలకు కుటుంబ సభ్యులు గౌరవం ఇచ్చేవాళ్ళు అని చెప్పాను. యూనివర్సిటీ లో టీచింగ్ పొజిషన్ చాలా demanding job. బోధన, పరిశోధనతో పాటు అనుబంధ కార్యక్రమాలు కూడా ఉంటాయి. పరిపాలన బాధ్యతలు అప్పగిస్తే నిర్వర్తించాలి. వీటికి తోడు నా labour of love అయిన అనువాద ప్రక్రియ నిరంతరం కొనసాగుతూ ఉండేది. వీటన్నింటికి ఇంట్లో సరి అయిన వాతావరణం (ambience) ఉండాలి. అట్లా ఉండేట్టు చూసింది, అన్నింటా సహాయ సహకారాలు అందించింది నా భార్య రాధ, పిల్లలు వినయ్, వినీల్. వాళ్ళ వల్లనే నేను ఎంచుకున్న రంగాల్లో కృషి చేయడానికి అవకాశం కలిగింది. నాలోని సాహిత్యాభిలాషకు మంచి మిత్రుల సాంగత్యం, కుటుంబ సభ్యుల సహకారం చేయూత నిచ్చాయి.

**మీ వృత్తి బోధన, పరిశోధనకు ప్రవృత్తి అయిన అనువాదాలు అనుబంధం అనుకోవచ్చా?**

నేను అనువాద ప్రక్రియ ను చేపట్టడం అనే దాన్ని వలసవాద విముక్తి (decolonisation)పై చేసిన పరిశోధన, బోధన కు కొనసాగింపు గా చూస్తాను. దేన్నీ కూడా విడి (isolation)గా చూడలేం కదా. ఒక contextలో చూస్తాం. కాకతీయ యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ లో నేను బోధించిన పేపర్స్ Indian writing in English, Regional Literatures in Translation, African, Caribbean Literatures మొదలైనవి వలసవాదానంతర


**డిపార్ట్మెంట్‌లో సీనియర్ కొలీగ్స్ నుండి ఎంతో ప్రోత్సాహం లభించింది. టీచింగ్, రీసెర్చ్ లో సీనియర్ ప్రొఫెసర్స్ శివ కుమార్, వినోద మేడం, ఇంద్రసేనారెడ్డి, లక్ష్మణ మూర్తి, జగన్మోహనాచారి, మల్లికార్జున రావు, ఎల్లయ్య గార్లు ఎంతో సహకారాన్ని అందించారు. 'కాకతీయ జర్నల్ ఆఫ్ ఇంగ్లీష్ స్టడీస్' 9 వాల్యూమ్స్‌కి అసోసియేట్ ఎడిటర్ గా ఉండటానికి వాళ్లు ఇచ్చిన సహకారమే కారణం.**
















(postcolonial) సాహిత్యానికి సంబధించినవి.

నా పరిశోధన, నా scholarsకి ఇచ్చిన పరిశోధన అంశాలు, సంపాదకత్వం వహించిన పుస్తకాలు, ఈ రంగానికి చెందినవే. నేను చేసిన అనువాదాలు కూడా ఇదే framework లో చూడాలి. ఒక agenda లో భాగంగా, ఒక political gesture గా చూడాలి.

**మీరు అనువాదాలు మొదలు పెట్టినప్పుడు ఆ రంగం ఎట్లా ఉన్నది?**

నేను మొదలు పెట్టింది 1990 ప్రథమార్థంలో. తెలుగు నుండి ఇంగ్లీష్ లోకి అప్పట్లో చాలా కొద్దిమంది అనువాదాలు చేస్తుండే వాళ్ళు. ఇప్పుడు ఎక్కువ మంది ఉన్నారని కాదు. రంగారావు, D.S. కేశవరావు, CLL జయప్రద లాంటి కొద్దిమంది ఉండేవాళ్ళు. కాకతీయ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ నుండి లక్ష్మణ మూర్తి గారు, జగన్మోహనాచారి గారు కొన్ని అనువాదాలు చేసి ఉన్నారు. వేరే భాషల్లో ఉన్నట్లు విస్తృతంగా ఇంగ్లీష్ అనువాదాలు వచ్చేవి కాదు. 'ఇండియన్ లిటరేచర్' లాంటి జర్నల్స్‌లో తెలుగు అనువాదాలు కనిపించేవి కాదు. ఈ ఖాళీని పూరిద్దామని నేను విస్తృతంగా చేసిన అనువాదాలు Pratibha India, New Quest, Kavya Bharati లాంటి చాలా జర్నల్స్‌లో ప్రచురించారు దాదాపు 250 పైగా poems పబ్లిష్ కావటం వల్ల తెలుగు కవిత్వానికి కొంత visibility వచ్చింది. అప్పుడు, ఇప్పుడూ ఈ ప్రక్రియ labour of love గానే ఉన్నది. ప్రతిఫలాన్ని ఆశించ కుండా Self-motivationతో పనిచేసే రంగంగానే ఉన్నది.

**ఈ రంగం లో మీరు స్ఫూర్తి గా తీసుకున్న వాళ్ళు ఎవరైనా ఉన్నారా?**

అనువాదం చేద్దామనుకున్న టెక్స్ట్ మాత్రమే స్ఫూర్తి. Translation is, in a way, appreciation. మూలంలో ఉన్న వస్తువు, శైలి, నిర్మాణం, ఇమేజరీ అనువాదాన్ని గైడ్ చేస్తుంది. ప్రత్యేకంగా ఒకళ్ళ లాగా చెయ్యాలని ఉండదు. మూల రచయితలకు మోడల్స్ ఉంటారేమో గానీ అనువాదాల్లో ఉండరు.

**సాహిత్య పరిశోధనలో మిమ్ములను ప్రభావితం చేసిన రచనలు ఏమిటి?**

చాలా ఉన్నాయి. మంచి టెక్స్ట్ చదివితే అనివార్యంగా దాని ప్రభావము మన మీద ఉంటుంది. ఎదిగే క్రమంలో వాస్తవిక ధోరణిలో రాసిన సోమర్సెట్ మామ్ Of Human Bondage, చార్లెస్ డికెన్స్, థామస్ హార్డీ ఆంగ్ల నవలలు, ఆర్. కె. నారాయణ్, ముల్క్ రాజ్ ఆనంద్, అనితా దేశాయ్ లాంటి వాళ్ళ భారతీయ ఆంగ్ల రచనలు ఆ వయసులో ఎంతో ప్రభావాన్ని చూపాయి. అట్లనే తెలుగులో యద్దనపూడి సులోచనారాణి సీరియల్ "బంగారు కలలు" ఆంధ్ర పత్రికలో వస్తున్నప్పుడు చిన్న తనంలో ఎదురు చూసేవాళ్ళం. యండమూరి, మల్లాది సీరియల్స్, మధుబాబు డిటెక్టివ్ నవలలు కూడా అంతే ఇష్టంతో చదివే వాణ్ణి. అప్పటికి, ఇప్పటికీ రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచనలంటే ఇష్టం. ఇంగ్లీష్‌లో ఆధునికానాంతర సాహిత్యం చదివిన తర్వాత గుర్తించింది ఏమిటంటే, రావిశాస్త్రి రచనలు అన్నింటిలో ఈ ఆధునికానంతర లక్షణాలు ఉన్నాయని.

> **నేను మొదలు పెట్టింది 1990 ప్రథమార్థంలో. తెలుగు నుండి ఇంగ్లీష్ లోకి అప్పట్లో చాలా కొద్దిమంది అనువాదాలు చేస్తుండే వాళ్ళు. ఇప్పుడు ఎక్కువ మంది ఉన్నారని కాదు. రంగారావు, D.S. కేశవరావు, CLL జయప్రద లాంటి కొద్దిమంది ఉండేవాళ్ళు. కాకతీయ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ నుండి లక్ష్మణ మూర్తి గారు, జగన్మోహనాచారి గారు కొన్ని అనువాదాలు చేసి ఉన్నారు.**

లాటిన్ అమెరికన్ (స్పానిష్) నవలల ఇంగ్లీష్ అనువాదాలు సంతోషాన్ని, ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. వాళ్ళ చరిత్రలో భాగమైన నియంత్రుత్వపు బీభత్స దృశ్యాన్ని మ్యాజిక్ రియలిజం కోణం నుండి Gabriel García Márquez రాసిన One Hundred Years of Solitude, The Autumn of the Patriarch తర్వాతి కాలంలో Mario Vergas Llosa, Jorge Luis Borges రచనలు ఎంతో ప్రభావాన్ని చూపాయి.

ఆధునిక భారతీయ రచయితలైన సల్మాన్ రష్దీ యొక్క Midnight s Children, అమితావ్ ఘోష్ The Circle of Reason, Shadow Lines, తన పిహెచ్.డి గ్రంథాన్ని నవల గా మార్చిన In An Antique Land, తర్వాత వచ్చిన Ibis

triology వంటి రచనలు ఆలోచింపచేసి, ఆసక్తిని కలిగించి ప్రేరణగా నిలిచాయి. కాలంతో పాటు ధోరణులు మారుతుంటాయి. అభిరుచులు కూడా. a process of constant evolving. Finality ఉండదు రావి శాస్త్రి రచనల్లాగా.

**మీ అభిప్రాయం ప్రకారం, అనువాదకునికి కావలసిన మంచి లక్షణాలు ఏవి?**

అనువాదకుడు రెండు భాషలపై పరిజ్ఞానం, అభిమానం కలిగి ఉండాలి. ఎంతో నేర్పు అవసరం. అలాగే క్రియేటివ్ సెన్సిబిలిటీ ఉంటే అనువాదంలో recreate చేయవచ్చు. అనువాదకునికి literal translation కాకుండా cultural transmission చెయ్యగలిగే పరిజ్ఞానం, technique కల్గివుండాలి. ఎందుకంటే రెండు భాషలతోనే కాదు, భిన్నమైన సంస్కృతులతో పని చేస్తున్నాను అనే ఎరుక ఉండాలి. మన తెలుగు అయితే ఏమీ ఆశించకుండా పని చేయగలిగే ఓర్పు, స్థిత ప్రజ్ఞత ఉండాలి.

**విమర్శకుడిగా, అనువాదకులుగా మీరు ప్రచురించిన వ్యాసాలు, పుస్తకాల వివరాలు.**

నా పరిశోధన, విమర్శ, అనువాదాలు సమాంతరంగా 1991 నుండీ కొనసాగుతున్నాయి. 50 పైగా ఇంగ్లీష్ విమర్శనాత్మక వ్యాసాలు, ఆఫ్రికా నవల రచయిత ఎ.కె. ఆర్మా పై విమర్శ గ్రంథం, 6 ఇంగ్లీష్ విమర్శ సంకలనాలకు సంపాదకత్వం, 250 పైగా వివిధ జర్నల్స్ లో వచన కవితల ఆంగ్ల అనువాదాలు, 17 ఆంగ్ల అనువాద పుస్తకాలు, ఇవీ ప్రచురణలు.

**ఉద్యమాల ప్రాంతం నుంచి వచ్చిన మీకు వాటి ప్రభావం ఎలా ఉంది?**

ప్రత్యేకంగా తెలంగాణ ప్రాంతము చాలా ఉద్యమాలకు మరియు అస్తిత్వ ప్రతీకలకు కేంద్రం. నాటి సాయుధ పోరాటం నుండి నేటి ప్రత్యేక తెలంగాణ వరకు ఒక సుదీర్ఘమైన ప్రయాణం. ఇందులో భాగంగా పాటలకు, పద్యాలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది.

సుంకర రమేష్ ప్రయత్నాల ఫలితంగా 'తెలంగాణ కవిత' పేరుతో తెలుగులో 5 సంకలనాలు వచ్చాయి. వాటినుండి 83 ఎంపిక చేసిన కవితలతో Scent of the Soil పేరుతో 2012లో వచ్చింది. 'మునుం' పేరుతో వేముగంటి మురళి, కాంచనపల్లి, వజ్జల శివకుమార్ తెలంగాణ కవితలతో ఒక బృహత్ సంకలనం తీసుకొచ్చారు. అందులో నుండి 154 కవితలను ఇంగ్లీష్ లోకి అనువదిస్తే Ode to Frontline Formations సంకలనంగా వచ్చింది. ఈ సంకలనాల అవసరాన్ని, సందర్భాన్ని, తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఈ పుస్తకాలు ఎట్లా దోహదపడ్డాయో ఈ పుస్తకాలకు రాసిన ముందు మాటలో వివరంగా చర్చించాను. The Hindu, Hans India పేపర్స్‌లో వ్యాసాలుగా కూడా వచ్చాయి.

ఒకసారి మహా శ్వేతా దేవి EFLU (CIEFL) కి వచ్చినప్పుడు తెలంగాణ ఉద్యమ సాహిత్యం ఇంగ్లీష్ లో అందుబాటులో ఉంటే ఇవ్వమన్నారట. అప్పటికే ప్రచురించబడ్డ ఈ 2 ఇంగ్లీష్ సంకలనాలకి విస్తృత ప్రచారం కల్పించాలని అనుకున్నాం.

**మీరు అనువాదం చేసేటప్పుడు పుస్తకం మాత్రమే చదువుతారా లేక దానితోపాటు ఆ పుస్తకంపై వచ్చిన విమర్శ కూడా చదువుతారా?**

అవసరం వచ్చినప్పుడు ఆ పుస్తకము పై వచ్చిన విమర్శ కూడా చదవాల్సి ఉంటుంది. ఉదాహరణకు నారాయణ రెడ్డి (సినారె) రాసిన పుస్తకం 'మంటలు-మానవుడు' ఆంగ్లంలోకి Flames and the Manగా అనువాదం చేసినప్పుడు నేను ఆ పుస్తకంపై రాసిన విమర్శ కూడా చదివాను ఎందుకంటే ఆ పుస్తకం పై గేయ ప్రభావం ఉంది. అనువాదం చేసేటప్పుడు ఆ పుస్తకం విమర్శ చదివినట్లయితే అనువాద కునికి ఆ పుస్తకంపై ఒక అవగాహన వస్తుంది. అయితే అనువాదకుడు అన్నివేళలా అన్ని పుస్తకాలకు కచ్చితంగా ముందుమాట గాని, విమర్శ గాని చదవాలని ఏమీ లేదు.

**మీ అనువాదానికి ఏమైనా అవార్డులు వచ్చాయా?**

2007లో ఇండియన్ లిటరేచర్ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా జాతీయ స్థాయిలో జరిగిన పోటీలో అన్ని భాషల నుండి ఇంగ్లీష్ అనువాదాలను ఆహ్వానించారు. ఆచార్య గోపి వచన కవితల అనువాదానికి బహుమతి ని చెన్నైలో ఇచ్చారు. తెలుగు ప్రాంతంలో ప్రత్యేక ప్రోత్సాహకాలు లేనప్పటికీ ఒక బాధ్యతగా పనిచేసుకునే



వారికి ఏమీ అవసరం లేదనుకుంటాను.

**అనువాదకులకు ఎదురయ్యే సవాళ్లు? మీరు ఎదుర్కొన్నవి?**

మూలభాష (source language) పర్యావరణాన్ని లక్ష్య భాష (target language)లోకి అందించడం మొదటి సవాలు. అందులోనూ రెండు భిన్న సంస్కృతులు అయినప్పుడు ఇంకా కష్టమౌతుంది. భాష మీద పట్టు మాత్రమే సరిపోదు. లక్ష్య భాషలో సమానార్థాలు చాలా ఉన్నప్పుడు సందర్భాన్ని అనుసరించి సరైన పదాలను ఎన్నుకోవాల్సి ఉంటుంది. తెలుగు లో ప్రాంతాలకు సంబంధించి యాస ఉంటుంది. నిజానికి ఏ రెండు జిల్లాల్లో కూడా యాస ఒకే తీరుగా ఉండదు. అట్లనే దళిత రచనల్లో registers భిన్నంగా ఉంటాయి. వీటిని ఇంగ్లీష్ వాడుక భాష లోకి తీసుకెళ్లటం అనువాదకులకు ఉండే సవాళ్లలో ఒకటి. భాష, భావంతో ప్రయోగాలు చేసే సిద్ధార్థ, సీతారాం లాంటి వాళ్ళ కవితల అనువాదం సవాళ్లతో కూడుకొన్నది. 'ఇండియన్ లిటరేచర్ జర్నల్' (నవంబర్ - డిసెంబర్, 2017) 21st Century Telugu Poetry ప్రత్యేక వాల్యూం లో సిద్ధార్థ కవితల అనువాదాలు naayana, Oye Rahman కొన్ని వ్యూహాలను తెలియచేస్తాయి. అట్లనే 1970లో వచ్చిన సి. నారాయణ రెడ్డి గారి 'మంటలు- మానవుడు' 2010లో సాహిత్య అకాడెమీ కోసం Flames and the Manగా అనువాదం చేసినపుడు వచన కవిత పై ఆయన గేయ ప్రభావం ఎట్లా ఉన్నదో, అనువాదంలో సవాళ్ళను ఎట్లా ఎదుర్కొన్నానో అనువాదకుని ముందుమాట లో చర్చించాను.

**ఒక్కొక్క అనువాదానికి ఎంత టైం తీసుకుంటారు?**

ఒక పుస్తకాన్ని ఎన్ని రోజులలో ట్రాన్స్లేట్ చేస్తారు అనేది ఆ పుస్తకం బట్టి ఉంటుంది. ఉదాహరణకు Scent of the Soilకి ఆరు నెలలు, Astitva, Paramparaకు ఇంట్రడక్షన్ సహా ఆరు నెలలు పట్టింది. నా అన్ని పుస్తకాలకు,



విమర్శ గాని, అనువాదాలకు గానీ elaborateగా ఇంట్రడక్షన్ ఉంటుంది. అయితే కొన్ని సందర్భాల్లో ఎక్కువ రోజులు పట్టవచ్చు. నేను రాసిన అన్ని ఇంట్రడక్షన్స్ ఆన్లైన్లో (Academia.edu), open access websiteలో ఉంచడం వల్ల ప్రపంచవ్యాప్తంగా కొన్ని వేల మంది వాటిని చదవటం, రీసెర్చ్లో quote చేయడం sense of fulfilment ఇస్తుంది.

Telangana Harvest, A Green Garland, Astitva, Parampara ఇతర రచనల అనువాదానికి బహుశా ఒక సంవత్సరం తీసుకోవడం జరిగింది. ఎడిటర్గా పుస్తకాన్ని refine చేసే ప్రక్రియలో భాగంగా, కొన్నిసార్లు ఎక్కువ సమయం పడుతుంది.

**మీరు అనువదించిన వాటిలో మీకు నచ్చిన రచన...**

నచ్చిన లేక నచ్చని రచనంటూ ఏమీ ఉండదు. ఎందుకంటే ప్రతి మూల రచన కు ఒక ambience ఉంటుంది. దాన్ని వీలైనంత విశ్వాస పాత్రంగా recreate చెయ్యగలిగితే అనువాదం సఫలమైనట్లు.

**మీ అనువాదాల పట్ల మీరెంత సంతోషంగా ఉన్నారు?**

అనువాదానికి బౌండరీస్ లేవు. ఎప్పటికీ Improvise చేయొచ్చు. అనువాదం ఒక సంక్లిష్ట ప్రక్రియ. అది ఒక ప్రయాణం. ప్రతి ప్రయాణం మనకు కొన్ని అనుభవాలను ఇస్తుంది. వాటిని పాఠకులకు సరైన రీతిలో చేరవేయుటమే అనువాదకునిగా నా బాధ్యత.

**మీ భవిష్యత్తు ప్రణాళికలు...**

బోయ జంగయ్య రాసిన 'జాతర' నవలిక తర్వాత కొన్ని నవలలు అనువాదం చేయాలనుకుంటున్నాను.

నేను అనువాదం చేసిన 1981-2000 మధ్యలో వచ్చిన 117 తెలుగు కవితల అనువాదాల సంకలనం Pride of Place పేరుతో ఒక period anthology 2011లో వచ్చింది. 2001-2020 మధ్యలో ఎంతో మంది కొత్త కవులు వచ్చారు. అంతకు ముందు తరం వాళ్ళూ రాస్తున్నారు. ఈ విస్తృతిని పట్టుకొనే ప్రయత్నం Pride of Place Volumeలో చెయ్యాలని ఉన్నది. ప్రస్తుతానికి సురవరం ప్రతాపరెడ్డి కథలు చేయబోతున్నాను.

**కొత్తగా ఈ రంగం లో ప్రవేశిస్తున్న వారికి మీ సలహా?**

బాగా చదవాలి. సృజన రంగంలో అది చాలా అవసరం. విస్తృతంగా చదవకుండా అనువాదాలను చేపడితే మూలంలోని పుస్తకానికి న్యాయం జరగదు. సంస్కృతికి సంబంధించిన అంశాలు ఇమిడి ఉంటాయి కాబట్టి భాష పై పట్టు (vocabulary) మాత్రమే సరిపోదు. ఒకసారి లిటరల్ గా చేసి అయిపోయిందనుకుంటే కుదరదు. 2, 3 సార్లు విమర్శనాత్మకంగా చదివి, మూలంతో పోల్చుకుని, సవరణలు చేసుకొనే ఓర్పు, నేర్పు అవసరం. ఎందుకంటే అనువాదకుడు రెండు పాత్రలని, బాధ్యతలని, సృజనకారుడిగా, విమర్శకుడిగా ఒకే సారి నిర్వర్తించాలి.

ఇంటర్వ్యూ:
**డా॥ ఆది రమేష్ బాబు**
9959026160
**డి. విజయప్రకాష్**
9885778585